## ఓటర్ సవరణ ఫేజ్-2పై అవగాహన మాజీ ఉప సర్పంచ్ ఉలుపల శేఖర్ రెడ్డి.



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 27 (మహాప్రభ)**
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ఓటర్ సవరణ ఫేజ్–2 కార్యక్రమంపై గురువారం. నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఉలుపాల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు సంబంధించిన వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటర్ సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలతో సవరణలు చేసుకునే విధానాన్ని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గ్రామస్తులు వీరమల్ల జగదీష్, దాసరి తిరుపతయ్య, ఉడుత పెద్ద వెంకటయ్య, నేలపట్ల అంజయ్య, జూనియర్ రజిత, గ్రామ పాలన అధికారి యాదయ్య, బి.ఎల్.ఓ లు చింతకుంట్ల అంజమ్మ, గంటెల చంద్రయ్య, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టుపై ప్రజాప్రతినిధుల భేటీ.



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 27 (మహాప్రభ)**
డిండి మండలం పరిధిలోనే గురువారం. డిండి ప్రాజెక్ట్ సచివాలయం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు తో మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు హత్య అవసరం సమావేశం నిర్ణయించారు సాగునీటి సరఫరా భూసేకరణ దేవరకొండ నలగొండ ప్రాంతాలలో సాగునీటి పంపిన్ పై చర్చించారు సమస్య లను సమయోగం పరిష్కరించాలి బాధితులకు న్యాయం చేయాలని నిర్ణయించారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అవుతాపురంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఘనంగా

-అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేరవేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్



**పెద్దవంగర, ఆగస్టు 27 (మహాప్రభ):**
పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఆహార భద్రత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా జరిగే అవకాశముండడంతో పాటు ప్రభుత్వ సేవలను ప్రజలు సులభంగా పొందగలరని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ హియరింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఇన్చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్

-దండోరా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశం



**గాంధారి: ఆగస్టు 27 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్ తండా గ్రామం, ఎల్లారెడ్డి పురపాలక సంఘం 10వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ హియరింగ్ కేంద్రాలను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం తనిఖీ చేశారు. హియరింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందుతున్న సేవలు, నోటీసులు అందుకున్న వారి వివరాలు, ధృవపత్రాల సమర్పణ ప్రక్రియ, హియరింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధృవపత్రాలను హియరింగ్ కేంద్రంలో సమర్పించాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హియరింగ్ తేదీలపై ముందస్తు సమాచారం అందేలా, అన్ని మండలాల తహశీల్దార్లు గ్రామాల్లో దండోరా వేయించి విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో ఎల్లారెడ్డి ఆర్డీవో రొద్ద ప్రభాకర్, పురపాలక కమిషనర్, గాంధారి తహశీల్దార్ రేణుక చౌహాన్, సూపర్ వైజర్లు, బూత్ స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.


## సీత దయాకర్ రెడ్డి నీ పరామర్శించిన యువజన కాంగ్రెస్ నాయకుడు చందు గౌడ్



**ఆగస్టు 27 మహాప్రభ దేవరకద్ర**
తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీత దయాకర్ రెడ్డి న్నె హైదరాబాద్ మధురానగర్‌లోని వారి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. సీత అక్క ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేకంగా ఆరా తీసిన చందు గౌడ్, ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. సీత దయాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలందించాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ భేటీ ఆత్మీయత, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచింది. అక్క ఆరోగ్యం త్వరగా మెరుగుపడి పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని కోయిల్ సాగర్ చందు గౌడ్ ఆకాంక్షించారు.

## గాంధారి మండల వార్డు మెంబర్స్ ఫోరం ఇన్చార్జిగా సిందే నితిన్ పాటిల్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర, జిల్లా కమిటీ





TELANGANA WARD MEMBERS FORUM
Office : 5-5-2/29/4, Boduppal, Medchal Malkajgiri, Hyderabad – 500092
Reg No: 427/2026

Nagabelli Jyothi
(State Founding President)

Date: 25th August, 2026

Appointment Latter

Below are the appointment details for the Gandhari Mandal Incharge representing Kamareddy District.

| S. No | Name | District | Mandal | Designation |
|---|---|---|---|---|
| 1 | Shinde Nitin Patil, | Kamareddy | Gandhari | Mandal Incharge |

Appointment Details

✓ We are pleased to formally appoint the designated candidate as the Mandal In-charge for Gandhari Mandal, Kamareddy District, under the Telangana Ward Members Forum.

✓ We are confident that you will execute your responsibilities with dedication, leadership, and commitment effectively strengthening the organization and amplifying the voice, initiatives, and welfare activities of the ward members across the mandal.

✓ This appointment is formal and effective immediately.

Congratulations on your appointment. We wish you immense success in leading our organizational efforts and community outreach forward.

Yerrolla Babulu
District Incharge
Kamareddy

Nagabelli Jyothi
(State Founding President)
Telangana Ward Members Forum

**గాంధారి:ఆగస్టు 27 (మహాప్రభ)**
వార్డు మెంబర్స్ ఫోరం గాంధారి మండల ఇన్చార్జిగా సిందే నితిన్ పాటిల్ ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి, జిల్లా అధ్యక్షుడు బబ్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన మండల ఇన్చార్జి సిందే నితిన్ పాటిల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు, సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణకు, వారికి రావాల్సిన గౌరవ వేతనం, నిధుల సాధనకు ఫోరం వేదికగా పోరాడతానని పేర్కొన్నారు. మండలంలోని వార్డు సభ్యులందరినీ ఒకే వేదికపైకి తెచ్చి, ఫోరం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని నితిన్ పాటిల్ కు అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఆగస్టు 27( మహా ప్రభ)**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ కుమారుడు సాయిరామ్ యాదవ్--మౌనికల వివాహ వేడుకలు హైదరాబాద్ లోని పరిణయ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, తోటకూరి పరమేష్, సర్పంచులు రైనబోయిన శ్రీను, కావటి వెంకటేష్, పంది హరికృష్ణ, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రాఖీ బంధంతో బలపడే అనుబంధాలు.. ప్రతి ఇంట ఆనందాల వెల్లువలు విరియాలి

పెద్దవంగర మండల ఆడబిడ్డలకు, ప్రజలకు, తోటి మీడియా మిత్రులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు... జర్నలిస్ట్ యాసారపు భాస్కర్



**పెద్దవంగర, ఆగస్టు 28 (మహాప్రభ)**
సోదర--సోదరీమణుల ఆప్యాయ అనుబంధానికి, ప్రేమాభిమానాలకు, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్ర రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దవంగర మండలంలోని ఆడబిడ్డలకు, ప్రజలకు, తోటి మీడియా మిత్రులకు ప్రముఖ హృదయపూర్వక శుభాకాంక్షలు రక్షాబంధన్ భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, అనుబంధాల గొప్పతనాన్ని చాటిచెప్పే మహోన్నత పండుగ సోదరభావం, పరస్పర గౌరవం, మానవీయ విలువలు సమాజంలో మరింత బలపడాలని, ప్రతి ఇంట సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలి మండలంలోని ప్రతి ఆడబిడ్డ జీవితం ఆనందమయం కావాలని, ప్రతి కుటుంబంలో ఐకమత్యం, ప్రేమ, ఆత్మీయతలు చిరస్థాయిగా నిలవాలని కోరుతూ, ఈ పవిత్ర పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, నూతన ఉత్సాహం నింపాలని కోరుకుంటున్నాను "రాఖీ దారం కేవలం చేతికి కట్టే బంధం కాదు.. హృదయాలను కలిపే విశ్వాసానికి, ప్రేమకు, రక్షణకు చిరస్మరణీయ ప్రతీక. ప్రతి ఇంటా రక్షాబంధన్ పర్వదినం సంతోషాల వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. యాసారపు భాస్కర్ (జర్నలిస్ట్)

## జువ్వాడి లో సౌర విద్యుత్ ప్రాజెక్టు స్థల పరిశీలన క్షేత్రస్థాయిలో అధికారుల సమీక్ష



**గాంధారి, ఆగస్టు 27:(మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో సౌర విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి స్థల పరిశీలన నిర్వహించారు. సంబంధిత అధికారులు ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ అవసరాలు, స్థల అనుకూలత, మౌలిక వసతులపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. . డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, డీపీఎం సాయిలు, మాట్లాడుతూ,. సౌర విద్యుత్ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతుందని, విద్యుత్ అవసరాలు సమర్థవంతంగా తీరుతాయని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా అంశాలను పరిశీలించి, తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. రోడ్డు సంస్థ ప్రతినిధులు, విద్యుత్ శాఖ ఈఈ, పంచాయతీరాజ్ శాఖ ఈఈ, ఏపీఎం ప్రసన్నకుమార్, పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పచ్చదనం, స్వచ్ఛమైన ఇంధనం, స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు బాలవ్వ, సీసీలు గొర్రె రాములు, శేఖర్, రమేష్, సర్పంచ్ గొల్ల శాంతవ్వ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గన్య నాయక్ తండలో ఘనంగా తీజ్, మేరమా యాడి, భోగ్ బండారో పూజలు





**దేవరకొండ డివిజన్ ఆగస్టు 27 (మహా ప్రభ)**
దేవరకొండ మండలం గన్య నాయక్ తండ లో ఉత్సవాలు తండవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో. ఘనంగా తీజ్, మేరమా యాడి మరియు సేవాలాల్ మహారాజ్ భోగ్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య పాల్గొనేవారు: బి ఆర్ ఎస్.రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ తో పాటు స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, సాధర్ నాయక్ గోపి నాయక్, మరియు కార్భారి శ్రీను నాయక్ ఈ పూజల్లో భాగస్వాములయ్యారు.

## రైతు వేదికలో SIR జాబితాపై గ్రామసభ

**రామాయంపేట ఆగస్టు 27 మహాప్రభ**
రామాయంపేట మండల రైతు వేదికలో తహశీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో SIR జాబితాపై గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... మండలంలో మొత్తం 9,000 నోటీసులకు గాను 588 మ్యాపింగ్ కానివి, 8,412 కరెక్షన్స్ ఉన్నట్లు తెలిపారు. దీూా లు విచారణ పూర్తి చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



మేనేజర్ రఘువరన్, GPO శ్రావణ్ కుమార్, RP లు, అంగన్వాడీలు, స్థానికులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో వెల్లివిరిసిన సోదరభావం

**సనాతన ధర్మ పరిరక్షణకు పిలుపునిచ్చిన విశ్వ హిందూ పరిషత్**



**దేవరకద్ర ఆగస్టు 27 మహాప్రభ**
దేవరకద్ర మున్సిపాలిటీ లోని రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకద్ర విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో రక్షాబంధన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వాణీ శిశు మందిర్ పాఠశాలతో పాటు డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, బాలుర పాఠశాల, బాలికల పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలు పండగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు విద్యార్థులకు రక్షాబంధన్ ప్రాధాన్యతను వివరిస్తూ రాఖీలు కట్టారు. "నేను నీకు రక్షా.. నీవు నాకు రక్షా" అనే సోదరభావ సందేశంతో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఆత్మీయతలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేశభక్తితో పాటు దైవభక్తిని పెంపొందించుకోవాలని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం, ధర్మం, సంస్కృతి పట్ల గౌరవంతో యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాలను విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు, మహేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. రక్షాబంధన్ వేడుకలతో పలు విద్యాసంస్థల్లో ఆధ్యాత్మికత, సోదరభావం, దేశభక్తి వెల్లివిరిసింది. జై శ్రీరామ్!

## అధిక లాభాల ఆశ చూపి పెట్టుబడులు.. మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**-రూ.19 లక్షలు పెట్టుబడి పెట్టించినట్లు ఫిర్యాదు**
**-నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**పెద్దవంగర, ఆగస్టు 27: (మహాప్రభ)**
అధిక లాభాలు వస్తాయని నమ్మించి పలువురి వద్ద పెట్టుబడులు పెట్టించుకుని మోసానికి పాల్పడిన వ్యక్తిని పెద్దవంగర పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పెద్ద వంగర ఎస్సై ప్రమోద్ కుమార్ ఇచ్చిన వివరాల ప్రకారం.. పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన బండి సతీష్ తనకు హనుమకొండలోని ఎస్‌ఎల్‌వీ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన గుంట శివప్రసాద్, దాసరి అశోక్ పరిచయమున్నారని చెప్పి పలువురిని నమ్మించినట్లు తెలిపారు. తమ సంస్థలో పెట్టుబడి పెడితే రెండేళ్లపాటు 10 శాతం వడ్డీ చెల్లించడంతో పాటు, కాలపరిమితి పూర్తయిన తర్వాత అసలు మొత్తం తిరిగి ఇస్తామని నమ్మబలికినట్లు పేర్కొన్నారు. ఈ మాటలు నమ్మిన అమర్‌సింగ్ తండా (రామోజీ తండా)కు చెందిన జాటోతు రవి రూ.14 లక్షలు, గంట్లకుంటకు చెందిన చింతల శారద రూ.5 లక్షలు పెట్టుబడిగా ఇచ్చినట్లు తెలిపారు. అయితే హామీ ఇచ్చిన విధంగా లాభాలు చెల్లించకపోవడంతో పాటు, అసలు నగదు తిరిగి ఇవ్వాలని కోరినా స్పందించకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు బండి సతీష్‌తో పాటు సంబంధిత మరో ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసులో ఏ1గా ఉన్న బండి సతీష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర ఆగస్టు 27 మహాప్రభ**
దేవరకద్ర నియోజక వర్గం : భూత్పూర్ మున్సిపల్ కేంద్రంలోని కెవిఎన్ గార్డెన్స్‌లో అన్నసాగర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గొడుగు ఆంజనేయులు కుమార్తె వివాహ వేడుకల్లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నసాగర్ గ్రామంలో గొడుగు చెన్నయ్య కుమారుడి వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం ఆనందమయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయనకు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆత్మీయంగా స్వాగతం పలికారు.

### ఝాన్సీలింగాపూర్‌లో 200 ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ శాఖ ఎల్లమ్మ గుడి సమీపంలో హరితహారంలో భాగంగా కార్యక్రమం



**రామాయంపేట ఆగస్టు 27 మహాప్రభ**
రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు 200 ఈత చెట్లను నాటారు. ఎక్సైజ్ SI విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారుల బృందం ఈ మొక్కలు నాటింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈత చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానెగళ్ల రామకృష్ణయ్య, ఉప సర్పంచ్ మడూరి మహేష్, వార్డు సభ్యులు, గౌడ సంఘం నాయకులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంజీర విద్యాలయంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**రామాయంపేట ఆగస్టు 27 మహాప్రభ**
విద్యార్థుల్లో సోదరభావాన్ని పెంపొందించడమే లక్ష్యం కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, వాసవి స్థానిక మంజీర విద్యాలయంలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్లు జితేందర్ రెడ్డి, వాసవి మాట్లాడుతూ... రాఖీ పండుగను రక్షా బంధన్, రాఖీ పౌర్ణమి అని పిలుస్తారని, కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారని తెలిపారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని, అన్నకు గానీ తమ్మునికి గానీ ప్రేమ సూచకంగా సోదరి రాఖీ కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషమన్నారు. రాఖీ అనగా రక్షణ బంధం. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కట్టేదే ఈ రాఖీ అని పేర్కొన్నారు. ఆ ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జయప్రకాశ్, శ్రీశైలం, అనిల్, సంధ్య, సుధాకర్, భవాని మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# అడ్డాకులలో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దంపతులు**



**దేవరకద్ర అడ్డాకుల, ఆగస్టు 27: మహాప్రభ**
దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన పూజా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరై పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. అడ్డాకుల పట్టణ ప్రజలకు పోచమ్మ తల్లి ఆలయం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అమ్మవారిని దర్శించుకునేందుకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి నూతనంగా స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరగా, వారి విజ్ఞప్తి మేరకు గ్రామ సమీపంలోని వెంచర్ యాజమాన్యంతో మాట్లాడి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించామని ఎమ్మెల్యే తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో నూతన ఆలయ నిర్మాణం పూర్తిచేసుకుని, నేడు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలు అడ్డాకుల మండల ప్రజలతో పాటు దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎల్లారెడ్డిలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ సందడి

**-విద్యార్థులకు రాఖీలు కట్టిన విహెచ్‌పీ, బజరంగ్‌దళ్, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్**



**ఎల్లారెడ్డి, ఆగస్టు 27, (మహాప్రభ):**
రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాఖీలు కట్టి ముందస్తు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ ప్రముఖ్ తులసీదాస్, ఆర్ఎస్ఎస్ ఖండ్ సహ కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, ఏబీవీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కౌశిక్, సహ ప్రముఖ్ జగదీష్, బజరంగ్‌దళ్ సంయోజక్ సందీప్, సహ సంయోజకులు అరుణ్‌కుమార్, హర్షవర్ధన్, గోరక్షక్ ప్రకాష్, బజరంగ్‌దళ్ విద్యార్థి ప్రముఖ్ దుర్గాప్రసాద్, సహ సత్సంగ్ ప్రముఖ్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో సోదరభావం, పరస్పర ఆత్మీయతను పెంపొందించే ఉద్దేశంతో పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

### జిల్లా మండల మరియు చందాయిపేట గ్రామ ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు...

**- మాజీ సర్పంచ్ బుద్ధ స్వర్ణలతభాగ్యరాజ్..**



**చేగుంట ఆగస్టు 27,(మహా ప్రభ)**
అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా మాజీ సర్పంచ్ బుద్ధ స్వర్ణలతభాగ్యరాజ్ చేగుంట మండల మరియు చందాయిపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని బలోపేతంచేసే పండగ రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు... అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్లవేళలా అండగా నిలబడుతారనే భరోసాభావన రాఖీ పండుగలో ఇమిడి ఉందని భాగ్యరాజ్ అన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు,రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని పేర్కొన్నారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగ ప్రజల్లో సహోదర భావం మరింతగా పరిడవిల్లాలని స్వర్ణలత భాగ్యరాజ్ ఆకాంక్షించారు....ఈ రక్షా బంధన్ ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, ఐశ్వర్యం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే చిరస్థాయిగా కొనసాగాలని కోరుకుంటున్నన్నారు...

# ఓటరు జాబితాను ప్రజెంటేషన్ చేసిన గ్రామ సర్పంచ్.



**తూప్రాన్, ఆగస్ట్ 27.(మహాప్రభ)**
రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ నమోదు ప్రక్రియ అధికారికంగా పూర్తి అయి తుది జాబితా సిద్ధంచేసి గ్రామాల వారీగా రావడం జరిగింది. ఈ నేపథ్యంలో తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ కృష్ణ ఆధ్వర్యంలో ఓటర్ జాబితాను ప్రజెంటేషన్ చేయడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఓటరు నమోదు సక్రమంగా రావడం జరిగిందని కొంతమంది చనిపోయిన వారి పేర్లు మాత్రమే తీసివేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ అన్నారు. ఇందులో గ్రామ సెక్రెటరీ రమేష్, వార్డు సభ్యులు గ్రామ ఓటర్లు తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్.



**తూప్రాన్, ఆగస్ట్ 27.(మహాప్రభ)**
రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ స్మార్ట్ కార్డుల ప్రక్రియను ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించింది. ఇందులో భాగంగా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ కృష్ణ ఆధ్వర్యంలో రేషన్ కార్డులను లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఇందులో గ్రామ సెక్రెటరీ రమేష్, ఉప సర్పంచ్ ప్రవీణ్, పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఇఫ్కో ఎంసీ ద్వారా రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు

**- మెదక్ మేనేజర్ కాల్వ రాకేష్**



**పాపన్నపేట, ఆగస్టు 27( మహాప్రభ )**
ఇఫ్కో ద్వారా రైతులకు సరసమైన ధరలలో నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తున్నామని ఇఫ్కో ఎంసీ మెదక్ టెరిటరీ మేనేజర్ కాల్వ రాకేష్ తెలిపారు. గురువారం పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఇఫ్కో ఎంసి 12వ ఫౌండేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ... ఇఫ్కో ఎంసీ క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో స్థాపించబడిందని కంపెనీ గురించి రైతులకు వివరించారు. ఇఫ్కో ఎంసీ ఉత్పత్తులు నాణ్యత తో పాటు సరసమైన ధరలలో రైతులకు లభిస్తాయని తెలిపారు. కిసాన్ సురక్ష బీమా యోజన పథకం ద్వారా ప్రమాదం జరిగితే ఒక లక్ష రూపాయలు బాధితులకు చెల్లించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంటలలో వచ్చి వివిధ రకాల కీటకాలు తెగుళ్లు మరియు వాటి సంరక్షణ గురించి తెలిపారు. నానో యూరియా, నానో డిఏపి పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు, అకౌంటెంట్ రవి, ఏం డి ఏ శ్రీకాంత్, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఉల్లి ధరలకు రెక్కలు.. కిలో రూ.100



హైదరాబాద్:
భారతీయ వంటగదిలో నిత్యావసరమైన ఉల్లిపాయల ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం తెల్ల ఉల్లి కిలో ధర రూ.100కు చేరగా.. ఎర్ర ఉల్లి రూ.60–70 వరకు పలుకుతోంది. దీంతో ఉల్లి ధరల పెరుగుదల సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రెండు నెలల క్రితం ఆరు కిలోల ఉల్లిని రూ.100కే విక్రయించేవారు. ప్రస్తుతం ధరలు ఒక్కసారిగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వంటల్లో తప్పనిసరిగా ఉపయోగించే ఉల్లి ధర పెరగడంతో నెలవారీ ఖర్చులు కూడా పెరుగుతున్నాయని పలువురు చెబుతున్నారు.

పంట నష్టంతో సరఫరా తగ్గుదల

ఉల్లి ధరలు పెరగడానికి మహారాష్ట్రలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, పంట నష్టం ప్రధాన కారణాలని అధికారులు చెబుతున్నారు. ప్రధాన ఉత్పత్తి ప్రాంతాల నుంచి మార్కెట్లకు వచ్చే ఉల్లి పరిమాణం తగ్గడంతో సరఫరాపై ప్రభావం పడింది. మరోవైపు పండుగ సీజన్ కావడంతో డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణమైంది.

ప్రభుత్వ చర్యలు

ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బఫర్ స్టాక్‌లో నిల్వ ఉన్న ఉల్లిని మార్కెట్‌లోకి విడుదల చేస్తోంది. ఉత్పత్తి ప్రాంతాల నుంచి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఉల్లిని త్వరగా తరలించేందుకు 'కాందా ఎక్స్‌ప్రెస్' ద్వారా రవాణాను మెరుగుపరుస్తోంది. సరఫరా పెరిగితే ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.
ప్రస్తుతం మార్కెట్‌లో సరఫరా, డిమాండ్ పరిస్థితులను ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. కొత్త పంట మార్కెట్‌కు చేరడంతోపాటు సరఫరా సాధారణ స్థాయికి వస్తే ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## బంగారం ధరలకు స్వల్ప ఊరట

హైదరాబాద్:
బులియన్ మార్కెట్‌లో గురువారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇటీవల వరుసగా పెరుగుతూ వస్తున్న పసిడి రేట్లు తగ్గడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో మార్పులు, డాలర్‌తో రూపాయి మారకం విలువలో హెచ్చుతగ్గులు వంటి అంశాలు దేశీయ బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో లిలి24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.770 తగ్గి రూ.1,62,980కిలిలి చేరింది. అలాగే లిలి22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.700 తగ్గి రూ.1,49,400గాలిలి నమోదైంది. దీంతో కొంతకాలంగా భారీ స్థాయిలో కొనసాగుతున్న బంగారం ధరల్లో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆర్థిక అనిశ్చితి, డాలర్ విలువలో మార్పులు, పెట్టుబడిదారుల డిమాండ్ తదితర అంశాలు పసిడి ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు



నెలకొన్నప్పుడు బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావించే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. మరోవైపు మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ధరలు కొంత తగ్గుతాయి. ఇటీవల బంగారం ధరలు గణనీయంగా పెరగడంతో పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం ఆభరణాలు కొనుగోలు చేసే కుటుంబాలపై భారం పెరిగింది. ఈ నేపథ్యంలో గురువారం నమోదైన తగ్గుదల కొంత ఊరటనిచ్చినప్పటికీ, పసిడి ధరలు ఇంకా అధిక స్థాయిలోనే ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నగరాన్ని బట్టి బంగారం ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. ఆభరణాలు కొనుగోలు చేసే సమయంలో బంగారం బేస్ రేటుతో పాటు లిలిజీఎస్టీ, తయారీ చార్జీలులిలి అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రానున్న రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ కదలికలు, పెట్టుబడిదారుల డిమాండ్ ఆధారంగా బంగారం ధరల్లో మరిన్ని హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## మళ్లీ పెరిగిన స్మార్ట్‌ఫోన్ ధరలు

న్యూఢిల్లీ
స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులకు మరోసారి ధరల పెంపు షాక్ తగిలింది. రియల్‌మీ పీ4 సిరీస్ స్మార్ట్‌ఫోన్ల ధరలను పెంచింది. మెమొరీ, చిప్‌సెట్‌ల ధరలతో పాటు తయారీ ఖర్చులు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. పెరిగిన ధరలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. పీ4ఎక్స్ ఫైవ్‌జీ 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.24,999 నుంచి రూ.27,999కి పెరిగింది. పీ4 పవర్ ఫైవ్‌జీ 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.29,999 నుంచి రూ.32,999కి చేరింది.
అలాగే పీ4 లైట్ నాలుగు జీ, ఐదు జీ మోడళ్లలో టాప్ వేరియంట్ ధర రూ.22,999గా నిర్ణయించారు. పీ4ఆర్ ఫైవ్‌జీ 4 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్ బేస్ వేరియంట్ ధర రూ.19,999కి చేరింది. మెమొరీ, చిప్‌సెట్‌ల ధరలు పెరగడంతోపాటు తయారీ వ్యయాలు అధికం కావడం స్మార్ట్‌ఫోన్ ధరలపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో రియల్‌మీ తన పీ4




సిరీస్‌లోని పలు వేరియంట్ల ధరలను సవరించింది. తాజా పెంపుతో ఈ ఫోన్లను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులు గతంలో కంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

# స్పోర్ట్స్

## భారత్ విజయాన్ని అడ్డుకున్న దినుష.. డ్రాగా ముగిసిన కొలంబో టెస్టు..!

తొలి రెండు రోజులు కొలంబోలో పైచేయి టీమిండియాదే. మూడోరోజు కూడా బౌలర్లు చెలరేగడంతో భారత్ గెలుపు నల్లేరుమీద నడకే అనుకున్నారంతా. కానీ, అందరిఅంచనా తప్పింది. శ్రీలంక ఆట మారింది. ఫలితంగా.. ఫాలో ఆన్ గండం దాటలేక.. ఓటమి అంచున నిలిచిన శ్రీలంక సొనాల్ దినుష(103, 133 నాటౌట్) వరస శతకాలతో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది.గాలే టెస్టులో చిత్తుగా ఓడిన శ్రీలంక కొలంబోలో గొప్పగా ఆడింది. టాపార్డర్ విఫలమైనా.. పసిందు సూర్యబండార(92), సొనాల్ దినుష(133 నాటౌట్ : 264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లు లు అసమాన పోరాటంతో ఓటమిని తప్పించారు. తొలి ఇన్నింగ్స్‌లో శతకం(103)తో మెరిసిన దినుష.. ఐదో రోజూ ఏకంగా గోడ కట్టాడు. భారత బౌలర్లకు కొరకరాని కొయ్యలా మారిన అతడు నువాంత(46), లహిరు కుమార(12)లతో విలువైన భాగస్వామ్యాలతో లంక ఆధిక్యాన్నిపెంచుతూ పోయాడు.

**దాదాపు 50 ఓవర్లు**

క్రీజులో పాతుకుపోయిన దినుష భారత స్పిన్నర్లు, పేసర్లకు వెరవలేదు. నింపాదిగా ఆడుతూ తన జట్టును గట్టెక్కించడమే లక్ష్యంగా చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడతడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ సంకల్పంతో



టీ బ్రేక్ సమయానికి 8 వికెట్ల నష్టానికి 383 రన్స్ కొట్టిన ఆతిథ్య జట్టుకు డ్రాపై ఆశలు చిగురించాయి. కాసేపటికే సింగిల్‌తో శతకం అందుకున్న దినుష.. ఆపై సిక్సర్లతో చెలరేగాడు.చివరి బ్యాటర్ అసితా ఫెర్నాండో సైతం పట్టుదలగా ఆడగా.. మ్యాచ్ గెలిచే పరిస్థితులు లేవని టీమిండియాకు అర్థమైంది. కాసేపటికే లంక 429/9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఆట ముగిసేందుకు మరో 17 ఓవర్లు ఉన్నప్పటికీ.. ఫలితం తేలే అవకాశాలు కనిపించనందున ఇరుజట్ల కెప్టెన్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకొని డ్రాకు అంగీకరించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3-94) ఒక్కడే మూడు వికెట్లతో రాణించాడు. దేవ్‌దత్ పడిక్కల్(117), ధ్రువ్ జురెల్(115) శతకాలతో తొలి ఇన్నింగ్స్‌ను టీమిండియా 503/9 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే.

## టీ20ల్లో పొలార్డ్ తుఫాన్.. అత్యధిక పరుగులతో బట్లర్‌కు షాకిచ్చిన హిట్టర్..!




ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో.. ఆపై ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఉతికేస్తున్న కీరన్ పొలార్డ్ మళ్లీ అగ్రస్థానం దక్కించుకున్నాడు. విధ్వంసక ఆటగాడైన పొలార్డ్ టీ20ల్లో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. కరీబియన్ ప్రీమియర్ లీగ్ లో 26 బంతుల్లోనే 65 రన్స్ చేసిన ఈ భారీకాయుడు.. ఇటీవల తనను వెనక్కి నెట్టిన ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ నుంచి అగ్రస్థానాన్ని లాగేసుకుడు.పొట్టి క్రికెట్‌లో ఇంగ్లండ్ విధ్వంసక ఓపెనర్ జోస్ బట్లర్ అత్యధిక పరుగుల రికార్డు బద్ధలైంది. ది హండ్రెడ్ లీగ్‌లో మెరుపు అర్ధ శతకంతో.. కీరన్ పొలార్డ్‌ను దాటేసిన అతడు ఇప్పుడు మళ్లీ రెండో స్థానానికి పడిపోయాడు. కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో దంచేసిన పొలార్డ్.. 14,921 పరుగులతో అగ్రస్థానం దక్కించుకున్నాడు. స్వదేశంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీలో బుధవారం.. ట్రిన్‌బగో నైట్ రైడర్స్ తరఫున 26 బంతుల్లోనే 65 రన్స్ కొట్టిన పొలార్డ్.. మళ్లీ టాప్‌లోకి వచ్చాడు.అంతర్జాతీయంగా, ఫ్రాంచైజీ టీ20ల్లో 749 మ్యాచులు.. 666 ఇన్నింగ్స్‌ల్లో అతడీ మైలురాయిని సాధించాడు. ద్వితీయ స్థానంలో నిలిచిన బట్లర్ ఖాతాలో 14,833 రన్స్ ఉన్నాయి. ప్రస్తుతం టీ20ల్లో పొలార్డ్ 14,921 పరుగులతో టాప్‌లో ఉండగా బట్లర్ 14,833 రన్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ 14,562 పరుగులు, అలెక్స్ హేల్స్ 14,449, డేవిడ్ వార్నర్ 14,284 రన్స్ సాధించారు.

## పాకిస్థాన్ కంపెనీకి భారత్, అఫ్గనిసిస్థాన్ సిరీస్ మీడియా హక్కులు.. కారణమిదే..!

భారత్, అఫ్గనిసిస్థాన్ టీ20 సిరీస్‌ను పాకిస్థాన్ కంపెనీ లైవ్ ప్రసారం చేయనుంది. సెప్టెంబర్‌లో మొదలయ్యే ఈ పొట్టి సిరీస్ వాణిజ్య, గ్లోబల్ ప్రసార హక్కులను పాక్‌కు చెందిన ట్రాన్స్‌గ్రూప్ సొంతం చేసుకుంది. అదేంటీ? అని ఆశ్చర్యపోతున్నారా.. అయితే.. పాక్ కంపెనీకి ఈ బాధ్యతలు అప్పగించింది బీసీసీఐ కాదు.. అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు.సెప్టెంబర్ రెండో వారంలో భారత్, అఫ్గనిస్థాన్ మధ్య మూడు టీ20ల సిరీస్ మొదలవ్వనుంది. మామూలుగా టీమిండియా సిరీస్ హక్కులు సోనీ స్పోర్ట్స్ లేదా జియో స్టార్ కంపెనీలు దక్కించుకుంటాయి. కానీ, ఆశ్చర్యంగా ఇరుజట్ల సిరీస్ మీడియా, వాణిజ్య హక్కులను పాకిస్థాన్‌కు చెందిన ట్రాన్స్‌గ్రూప్ కంపెనీ దక్కించుకుంది.
ఎలా సాధ్యపడిందంటే.. అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు 'గ్లోబల్ మీడియా రైట్స్ సిండికేట్ భాగస్వామి'గా ఉంది ట్రాన్స్ గ్రూప్. అందుకే.. ఈ కంపెనీకి తమ జట్టు ఆడుతున్న సిరీస్ ప్రసార హక్కులు కట్టబెట్టింది ఏసీబీ. అందుకు బీసీసీఐ కూడా అభ్యంతరం చెప్పలేదు. కానీ,




మనదేశంలో మాత్రం సోనీస్పోర్ట్స్, ఫ్యాన్‌కోడ్‌లు.. ఈ సిరీస్‌ను ప్రసారం చేయనున్నాయి. సెప్టెంబర్ 13, 15, 17వ తేదీల్లో భారత్, అఫ్గనిస్థాన్ టీ20ల్లో తలపడనున్నాయి. ఇరుజట్ల మధ్య ఇదే మొట్టమొదటి ద్వైపాక్షిక సిరీస్ అయినప్పటికీ మ్యాచ్‌లు మాత్రం ఇండియాలోనే జరుగనున్నాయి.

